# సూర్య

దినపత్రిక

ఆదివారం17 డిసెంబర్ 2023 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# వైసిపిలో టిక్కెట్‌పై జోరందుకున్న ఊహాగానాలు

## - నాకంటే నాకు! - క్యాడర్ మేరుగ వైపే - త్వరలో ప్రకటన





**గూడూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ కోసం సాగుతున్న పోరు టామ్-జెర్రీలా సాగుతున్నట్లు పార్టీలో గుసగుసలు జోరందుకున్నాయి. నియోజకవర్గంలో వైసిపి టిక్కెట్‌పై గెలుపొందిన డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు తనదైన శైలిలలో పని చేసుకుని వెళుతూ నాయకులు, కార్యకర్తలకు దూరం అయ్యారన్న అపవాదు మూటగట్టుకున్నారు. దీంతో నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్నా అభ్యర్థిత్వంపై కొన్న నెలలుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఎంఎల్‌ఏ వ్యవహార శైలితో పార్టీ కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు కూడ నాయకులు క్యాడర్ దూరం అయిదంని చెప్పవచ్చు. దీంతో ఇక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధిష్టానం సైతం దృష్టి పెట్టింది. ఇప్పటికే వైసిపి అధిష్టానం చేపట్టిన పలు సర్వేల్లో గూడూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేదన్నట్లు నివేదికలు వచ్చినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో గూడూరులో ఎవరు అభ్యర్థి అయితే పార్టీకి మేలు జరుగుతుందన్న విధంగా పలు సర్వేలు స్వంత సర్వేలతోపాటు ఇంటలజెన్స్ విభాగంతోకూడ నిర్వహించినట్లు తెల్సింది. నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో నాయకులు, కార్యకర్తల నుంచి సమాచారం సేకరించినట్లు తెల్సింది. ఇప్పటికే అధికారంలో ఉండి నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉన్నామన్న రీతిలో అన్ని కార్యక్రమాలకు దూరంగా ఉన్న నాయకులను తిరిగి ఒక్క తాటిపైకి తీసుకు రాగలిగే నాయకుడి కోసం వేట సాగిస్తున్నట్లు తెల్సింది. నియోజకవర్గంలో టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ఎంపి మద్దెల గురుమూర్తి, శాసనమండలి విప్ మేరుగ మురళీధర్, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, ఆర్డీఓ కిరణ్‌కుమార్, బత్తిన విజయ్‌కుమార్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు మరో ముగ్గురు

మిగతా 2లో

# ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

... అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

.. వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

... జడ్పీ సర్వసభ్య సమావేశంలో పలు ప్రశ్నలను లేవనెత్తిన సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ ) :** జిల్లా పరిషత్ వేదికగా ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు ప్రస్తావించిన ప్రజా సమస్యలను మరింత చిత్తశుద్ధితో పరిష్కరించేలా అధికారులు కృషిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడంలోగాని, సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయడంతో ఎక్కడా ఆస్తి, ప్రాణ

మిగతా 2లో

# విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి




**నెల్లూరు, మేజర్ న్యూస్ :** విద్యుత్ను పొదుపుగా వినియోగించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యుత్ అధికారులు,మరియు సిబ్బంది విద్యుత్ భవన్ నుండి కస్తూర్భ కలాపరిషత్ వరకు ర్యాలీ చేయడం జరిగింది, ఈ ర్యాలీ ని జిల్లా జాయింట్ కలెక్టర్ రొణంకి కూర్మనాథ్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కూర్మనాథ్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై అభివృద్ధి ఆధారపడి ఉంటుందని,విద్యుత్ ను వృథా చేయకుండా పొదుపుగా

మిగతా 2లో

# ఫ్లెక్సీల... రగడ

## - జనసేన వర్సెస్ కమిషనర్



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నాయకుడు నాగబాబు శనివారం నగర పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా నగరంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా కస్తూరి దేవి గార్డెన్స్ లో నాగబాబు సమావేశం నిర్వహించారు. దీంతో జనసేన నాయకులు ఆ ప్రాంతంలో ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. వీటికి అనుమతి లేదని కమిషనర్ కు అధికార పార్టీకి చెందిన కొందరు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ ఆ ప్రాంతానికి చేరుకున్నాడు. తక్షణ ఫ్లెక్సీలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాల జారీ చేశారు. ఈ క్రమంలో ఫ్లెక్సీలు కార్పొరేషన్ సిబ్బంది తొలగిస్తుండగా దీనిని జనసేన కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ కు జనసేన నాయకులకు రచ్చ జరిగింది. మాట మాట పెరగడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అధికార పార్టీకి ఒక న్యాయమా.. ప్రతిపక్షాలకు ఒక న్యాయమా అంటూ జనసైనికులు ఆగ్రహావేశాలకు గురయ్యారు. నాయకుల ు సర్ది చెప్పిన కమిషనర్ పట్టించుకోలేదు. ఈ దశలో పోలీసులు రంగ ప్రవేశం చేసి అధికారులకు అండగా నిలిచారు. ఫ్లెక్సీల తొలగింపు పై జనసేన నాయకులు తీవ్రస్థాయిలో అధికారుల తీరును తప్పు పట్టారు.

# విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి





వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.మానవ జీవితంలో విద్యుత్ నిత్యావసర వస్తువుగా ఉందన్నారు. ఇండ్లలో అనవసరంగా విద్యుత్ ను ఉపయోగించవద్దని, లైట్స్,ఫ్యాన్స్ అవసరం అయినప్పుడే వాడాలని, ఆఫీస్ లల్లో కూడ ఉద్యోగస్తులు ఆఫీస్ నుండి ఇంటికివెళ్లే టప్పుడు లైట్స్,ఫ్యాన్స్ ఆఫ్ చేయాలని తెలిపారు.విద్యుత్ వినియోగం పెరగడంతో ప్రకృతి సహజ సిద్ధంగా లభించే బొగ్గు, నీరు ఉత్పత్తి చేయడంతో తరిగిపోతున్నాయి ౕన్నారు అందుకే ఆదా చేసి భావితరాలకు అందించేలా, సోలార్,విండ్ ద్వారా ఉత్పత్తిఅయ్యే విద్యుత్ పై దృష్టి పెట్టాలన్నారు.ఈ వారోత్సవాలలో విద్యుత్ పొదుపుపై అధికారులు మరియు సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు.విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను ప్రతి రోజు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విద్యుత్ సిబ్బంది కల్పించారన్నారు.విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా పరోక్షంగా ఎక్కువ విద్యుత్ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు అందుబాటులో ఉండి తద్వారా ఉత్పత్తి పెరిగి రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం వినియోగదా రులు వినియోగిస్తున్న ఉపకరణాల స్థానంలో నాణ్యమైన విద్యుత్ తక్కువగా ఉపయోగించుకునే 5 నక్షత్రం కలిగిన విద్యుత్ ఉపకరణాలు వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుంది.విద్యుత్ వినియోగంపై అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.విద్యుత్ ను వృథా చేయకుండా పొదుపుగా వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.మానవ జీవితంలో విద్యుత్ నిత్యావసర వస్తువుగా ఉంది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్,పరందామయ్య, జయకృష్ణా రెడ్డి,జనార్దన్, జగదీష్,సుధాకరయ్య, రాఘవేంద్ర, ప్రసన్న కుమార్,బెనర్జీ,మధు సూధన్, జిల్లా సి.ఐ. బి.శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అకౌంట్స్ ఆఫీసర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్,అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి



నష్టం జరగలేదని, ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి మంత్రి కాకాని ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరింత సమర్ధవంతంగా నిద్రాహారాలు మాని కష్టపడి పనిచేసి 5 రోజుల లోపు జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పునరుద్దరణకు కృషి చేయడం జరిగిందని, ఆ శాఖ క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని ఆయన వివరించారుద. జిల్లాలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ నిధులతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో దెబ్బతిన్న రోడ్లన్నింటికి మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేసే పరిస్థితిలో ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థుల కొరకు ముద్రించిన విజయ దీపిక మెటీరియల్ ను ప్రారంభించుకోవడం సంతోషకరమని, తాను జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో ప్రారంభించిన ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మకి హృదయ పూర్వక ధన్యావాదాలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ లతో కలసి విజయదీపికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఎఫ్ఓ చంద్రశేఖర రావు, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, ఎపిఎంఐపి పీడీ లు సాంబశివా రెడ్డి, వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, పశు సంవర్ధక శాఖ జేడి మహేశ్వరుడు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి హేన సుజన, డిపిఓ సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సత్య వాణి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి., ఆర్ డబ్ల్యూఎస్., ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ లు కృష్ణమోహన్, గంగాధర్, రంగవర ప్రసాద్, జిల్లా జౌళిశాఖ ఎడి ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అనేక వ్యాధులను చేర్చి సమర్ధవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా విద్య, వైద్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రధానంగా వైద్య వ్యవస్థలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద అనేక వ్యాధులకు శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు వైద్యం చేయించుకుంటున్న కుటుంబాలు అప్పుల పాలై ఇబ్బందులు పడకుండా, ఆ కుటుంబాలకు ఉదారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు.

# వైసిపిలో టిక్కెట్‌పై జోరందుకున్న ఊహాగానాలు

నాయకులు తమ ప్రయత్నాలు సాగిస్తున్నా అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మరోపక్క అధిష్టానం నియోజకగవర్గంలో తెలుగుదేశం నిర్ణయించే అభ్యర్థి ఎవరైతే వారికి ఎవరు సరి జోడి అవుతారన్న దానిపై కూడ సర్వే చేయించినట్లు తెల్సింది. అధిష్టానం పలు దఫాలుగా సేకరించిన సర్వేల్లో పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడి వైపే క్యాడర్ ఆసక్తి చూపుతున్నట్లు నిఘా వర్గాల సేకరించిన సమాచారంలో తేట తెల్లం అయినట్లు తెల్సింది. ఇప్పటికే రెండు దఫాలు గూడూరు నియోజకవర్గంలో వైసిపి విజయం సాధించినా ఇద్దరు నాయకులు వేర్వేరు పరిస్థితుల్లో పార్టీకి క్యాడర్‌కు దూరం అయ్యారు. ఒకరు పార్టీలో గెలిచి ఫిరాయించి వెళ్లి పోగా ప్రస్తుతం ఎంఎల్ఏ పార్టీలోనే ఉన్నా క్యాడర్‌కు, నాయకులకు దూరం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ సారైనా పార్టీకి, క్యాడర్‌కు సమన్వయం చేసుకు పోయే విధంగా ఉండే నాయకుడి వైపే ఉన్నట్లు సమాచారం. పలువురు ప్రజా ప్రతినధులు గూడూరు టిక్కెట్ రేసులో ఉన్నా నియోజకవర్గంలో అధిష్టానం తీసుకున్న సర్వే నివేదికల్లో శాసనమండలి విప్ మేరుగ మురళీధర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. గూడూరు, చిల్లకూరు, చిట్టమూరు, వాకాడు, కోట మండలాల్లో నాయకుల నుంచి సేకరించిన సర్వేలో కూడ మురళీధర్ అయితే పార్టీకి క్యాడర్‌కు అందుబాటులో ఉంటారని చెప్పినట్లు తెల్సింది. నియోజకవర్గంలో మూడో వంతు ఓట్లు ఉన్న గూడూరు పట్టణం, రూరల్ మండలాల్లో మేరుగకు నాయకుల నుంచి సానుకూలత ఉన్నట్లు తెల్సింది. పార్టీ కష్టకాలంలో ముందుకు నడిపించిన తీరు అధిష్టానం దృష్టికి తీసుకొచ్చినట్లు తెల్సింది. మురళీదర్ పార్టీకి విధేయుడుగా ఉంటూ నాయకులు కార్యకర్తలతో పదవులు ఉన్నపుడు లేనపుడు అందుబాటులో ఉన్న సంగతిని వివరించినట్లు తెల్సింది. దీంతో ఇప్పటికే అధిష్టానం నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌ల నియామకం చేపడుతున్న సమయంలో గూడూరుపై ఆసక్తి నెలకొంది. రెండో దఫా ఇన్‌చార్జ (అభ్యర్థు)ల ప్రకటనలో గూడూరుకు నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీకి జవసత్వాలు నింపి క్యాడర్‌ను ఒక్కతాటిపైకి తీసుకురాగలిగిన నాయకత్వం వైపే మొగ్గు చూపుతున్నట్లు తెల్సింది

## ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి -సి ఓ ఓ సంజయ్ కొత్త.



**ముత్తుకూరు, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్)** అదాని కృష్ణపట్నం పోర్టులోని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని అదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త పిలుపునిచ్చారు. శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని అందులో భాగంగానే అదాని కృష్ణపట్నం పోర్టులో పనిచేసేటువంటి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటి సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అందులో భాగంగా మొదట అదాని కృష్ణపట్నం పోర్టు పరిపాలన భవనంలోని వివిధ విభాగాల ఉద్యోగులు మొదటి రోజు ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ మొక్క నాటే అంతవరకు జరుగుతుందని ఆయన తెలిపారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణకు కాలుష్యంనివారణ తో పాటు భద్రతకు పెద్దపేట వేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ,గంగా సతీష్, సిహెచ్ శ్రీనివాసులు, జై లాల్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు,పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చికిత్స పొందుతున్న రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి.




**కావలి మేజర్ న్యూస్**:కావలి నియోజక వర్గం అల్లూరు మండలం పురిని గ్రామవాసులు అరగల రమణయ్య పురుగుల మందు తాగి నెల్లూరులో ని నారాయణ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం ఆసుపత్రికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యాన్ని, భరోసా ఇచ్చారు. వీరితో పాటు రమేష్ ,తాటి భాస్కర్ మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కోడూరు శివకుమార్ రెడ్డికి సంతాపం తెలియజేసిన కాటంరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్** :కావలి నియోజకవర్గం అల్లూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అత్యంత ప్రియమైన మిత్రుడు చిరకాల ఆత్మీయుడు కోడూరు శివకుమార్ రెడ్డి మరణించారు. వారి పార్థివ దేహానికి శనివారం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు విక్రమాదిత్య రెడ్డి, దీప్తి రెడ్డి మరియు శివప్రియ ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుపై దృష్టి సారించాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలోని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య మెరుగుపై ప్రత్యేక దృష్టిసారించాలని ఈవో పీఆర్డీ ఎన్.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆయన శనివారం తన కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షించారు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అండపాదడపా వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్లీచింగ్, పెనాయిల్ తదితరాలను కొనుగోలుచేసి పంచాయతీల్లో కార్యదర్శులు అందుబాటులో వుంచు కోవాలన్నారు. పంచాయతీల్లో మిసిలీనియన్స్ చెల్లింపులు, ఇంటిపన్ను వివరాలు యాప్ లో నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో పంచాయతీలచే నిర్వహించబడి ఎలక్రికల్ మీటర్ల యొక్క ప్రస్తుత స్థితి, వివరాలు, జియోట్యాకింగ్ యాప్లో పొందుపర్చాలి. స్వచ్ఛభారత్ మిషన్ కింద మండలానికి 90 మరుగుదొడ్లు మంజూరైనాయన్నారునిర్మాణాలు మొదలుపెట్టి జియోట్యాకింగ్ చే సి ఫోటోలు అప్ లోడ్ చేయాలన్నారు. కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు.

## రేపు మల్లాంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి మహెూత్సవం.

### స్వామివారిని దర్శించండి,తరించండి:ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి.



**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా రేపు 18వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి తెలిపారు.సుప్రభాత సేవ,విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే స్కంద షష్టి మహెూత్సవంలో శాంతి కళ్యాణం,మహాన్యాస పారాయణం, ఏకాదశ రుద్రాభిషేకం,శాంతి కళ్యాణంతో పాటు ఉదయం 7గంటలకు 105 లీటర్ల ఆవు పాలతో స్వామివారికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం అన్నదానం,సాయంత్రం పల్లకి సేవ రాత్రి పల్లకి సేవ కార్యక్రమాలను మంగళ వాయిద్యాలు నడుమ బాణాసంచా వేడుకలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నామన్నారు.
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి మహెూత్సవ వేడుకల్లో దాతల సహకారంతో కార్యక్రమాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో,కన్నుల పండువగా నిర్వహించనున్నామన్నారు. చందనాలంకారంలో దర్శనమివ్వనున్న స్వామి వారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా బిక్షాటన

### - చిన్నరులకు అందని పౌష్టికాహారం
### - గ్రామాల్లో నిరసన



**గూడూరు, మేజర్న్యూస్** ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అంగన్వాడి వర్కర్లు బిక్షాటన చేపట్టారు. నాలుగు రోజులుగా అందోళన చేస్తున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో గ్రామాల్లోని నిరుపేదలు పౌష్టికాహారం అందక అవస్థలు పడుతున్నారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వం సచివాలయ సిబ్బందిచే అంగన్వాడి కేంద్రాలను స్వాధీనం చేసుకునేందుకు యత్నించడం పలు చోట్ల వ్యతిరేకత ఎవురు కావడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నట్లు సమాచారం. దీంతో నిరుపేద పిల్లలు, గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదవ రోజు గూడూరులో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు బిక్షాటన చేశారు. గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరిమళ వెంకటేశ్వరరావు గూడూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేదూరు శ్రీనివాసచారి, శిబిరం వద్దకు చేరుకొని సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు తమ పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారదులుగా సేవ చేస్తున్నా అంగన్వాడీలు చీకటి బతుకులలోనే చాలీచాలని జీతాలతో నెట్టుకు వస్తున్నారని, వాళ్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వము యూనియన్ నాయకులతో చర్చించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బెదిరింపులు పాల్పడినా సమ్మె ఆపే ప్రసక్తే లేదని, పోరాటం ఉధృతం చేస్తామని, అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కంటే, ఎక్కువ వేతనం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని అధికారంలోకి రాగానే విస్మసించారని, వెట్టిచాకిరి చేయించుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం కన్నా తక్కువ వేతనం ఇస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం ఇవ్వాలని అంగన్వాడి హక్కులు సాధించుకొని తీరుతామని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు జిల్లా ఉపాధ్యక్షురాలు కె ఉష జిల్లా కమిటీ సభ్యులు కె జానకి, ఎస్కే రజియా, పి గున్నమ్మ, ఇ హేమ, శిబిరం వద్దకు వచ్చి అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు తమ తెలియజేస్తూ ప్రభుత్వము వెంటనే వారికి న్యాయపరమైన సమస్యలును పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు ఇ పెంచలమ్మ, కుమారి, మంగమ్మ, సుబ్బమ్మ, డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, మున్సిపల్ జిల్లా కార్మిక సంఘం కార్యదర్శి బి గోపీనాథ్, ఏ ప్రసాద్, బి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పార్టీ ఎన్నికలకు సిద్ధం కావాలి

**గూడూరు, మేజర్న్యూస్** రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు జనసేన నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన పార్టీ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు . అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంపై జనసేన పార్టీ చేసిన పోరాటాలను వివరించడంతో పాటుగా రానున్న ఎన్నికల్లో సమన్వయంతో పని చేసి పార్టీ టీడీపీ ఉమ్మడి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మణిక్రాంత్ రెడ్డి, ఆస్ట్రేలియా కొ ఆర్డినేటర్ శశిధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, నియోజవర్గ పరిధిలోని గూడూరు పట్టణ, మండల, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అధ్యక్షులు మోహన్, బాలసుబ్రమణ్యం, శివ, భాస్కర్, క్రాంతి, రాజశేఖర్, నాగార్జున, కార్తీక్, స్వరూప్, మహేష్, మస్తాన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆఫీస్ లేదా గోడౌన్ లకు రూమ్స్ ఇవ్వబడును**

ఆఫీస్ లేదా గోడౌన్లకు రూమ్స్ బాడుగకు ఇవ్వనున్నాము.మా అడ్రస్.. ఎంజి మాల్ దగ్గర- ఓబుల్ రెడ్డి నగర్, ఫోన్ నెంబర్-81065 84618. నంబర్ను సంప్రదించగలరు.

## గ్రామస్థుల ఆరోగ్యపరిరక్షణ లక్ష్యంగా ఉచితవైద్యశిబిరం

### -కేతా ఆధ్వర్యం డాక్టర్ ప్రమీల వైద్యం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లిలో శనివారం మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా ఆయన సమీపబంధువు, అమెరికాలో ఉంటున్న డాక్టర్ ప్రమీల మాదమాల (యుఎస్‌ఏ) రోగులకు వైద్యసేవలందించారు. గ్రామంలో అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని, వైద్యసేవలను అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంగా మూడునెలలకొకదపా ప్రత్యేకంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తుంటారు. ఈదపా కూడా రోగులను డాక్టర్ ప్రమీల పరిక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. షుగర్, బిపి వ్యాధిగ్రస్థులకు 3నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. కేతా విజయభాస్కరరెడ్డి శిబిరాన్ని ఏర్పాటుచేసి నిర్వహించగా ఆలంభనఫౌండేషన్-ఇండియా స్వచ్ఛంద సంస్థ మందులను సరఫరా చేశారని కేతా పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని, ఏమాత్రం తాస్కారం చేయరాదని డాక్టర్ ప్రమీల గ్రామస్థులకు సూచించారు. గ్రామ ఆరోగ్యపరిరక్షణకు తనవంతుగా 3నెలలకొకదపా ఉచితంగా వైద్యశిబిరాన్ని గ్రామంలోనే ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నామని, 2017నుండి కొనసాగిస్తున్నామని విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చెర్లోయవల్లి ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మెన్ అల్లంపాటి వెంకటరాజేష్‌రెడ్డి, అంబటి రాధాకృష్ణారెడ్డి, గ్రామసచివాలయ సిబ్బంది షంషాద్‌బేగమ్, మాధురి, విలేజ్‌పోలీస్ సుప్రజ, ఆశాకార్యకర్త కాంతమ్మ,స్వచ్ఛందంగా సేవలందించారు. వైద్యశిబిర నిర్వహణకు పాఠశాలలో అవకాశం కల్పించిన ఎంయివో , స్కూల్ హెడ్మాస్టర్‌లకు విజయభాస్కరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, డాక్టర్ ప్రమీలకు చెందిన వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టబూనడం విచారకరం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: న్యాయమైన కోర్కెల సాధనకోసం శాంతియుతంగా తాము సమ్మె చేస్తుండగా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టేలా నిర్ణయించడం అత్యంత విచారకరమని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో పాలనాధికారిణి ఎం.సుభద్రకు రాధ ఆధ్వర్యంలో ఒక వినతిపత్రం అందజేశారు. తమ కోర్కెల సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మెకు దిగారు., ఆమేరకు మంగళవారం నుండి ఆత్మకూరులో కూడా వారంతా విధులకు వెళ్ళకుండా సమ్మె చేస్తున్నారు. కాగా ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి ప్రవేశించాలని ఆదేశించారు. స్థానిక అధికారులు ఆప్రయత్నంలో ఉండగా ఈపరిణామం అత్యంత దారుణమని, తమ ఉద్యమాన్ని అణగదొక్కేయత్నం సబబుకాదని, తాళాలుపగులగొట్టేలా పాలకులు ఆదేశాలివ్వడం తగనిపని అని వారు పేర్కొంటూ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ సెక్టారులీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, ఎస్.విజయమ్మ, విజయలక్ష్మి, రూతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను ఆమోదించేంతవరకు సమ్మె కొనసాగింపు



### -ఐదవరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

### -యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకుల సంఘీభావం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించేంతవరకు, తమ డిమాండ్లను సాధించేంతవరకు తమ పోరాటం ఆగబోదని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం మంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారానికి 5వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. చర్చలంటూ పిలిచిన పాలకులు తమ ప్యాయమైన కోర్కెలను ఆమోదించడకుండా నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.గంగాధరం, మోహన్‌రావు, హెచ్.హరికృష్ణ, మురళీకృష్ణ, ఖాదర్‌బాషా, ఎస్ఎఫ్ఐ నాయకుడు చక్రి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "కంచి" దాతృత్వం -మృతులకుటుంబాలకు సాయం

### ఆరు కుటుంబాలకు 60వేలు పంపిణీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 9నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తుండగా శనివారం ఆత్మకూరులో ఆరుగురు మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 60వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన "కంచి" అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకు శనివారం ఆత్మకూరులోని 5వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన షేక్‌హుస్సేన్‌బీ కుటుంబాన్ని, అదేవార్డుపరిధిలో మృతిచెందిన షేక్ ఖాజారంతుల్లా కుటుంబాన్ని, 16వవార్డు పరిధిలో మృతిచెందిన వల్లెపు చెంచయ్యకుటుంబాన్ని, 20వవార్డుపరిధిలో మృతిచెందిన నాగులూరు వెంగయ్య కుటుంబాన్ని , మున్సిపల్ పరిధిలోని టి.ముస్తాపురం ఎస్‌సికాలనీలో ఇటీవల మృతిచెందిన కొండా అంకమ్మ , వెంకట్రావుపల్లిలో ఇటీవల మృతిచెందిన ఇరగన వెంకటేశ్వర్లు కుటుంబాలను పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డిలు పరామర్శించి, ఆ కుటుంబాలకు దాత కంచి సమకూర్చిన 10వేల రూపాయల వంతున 60వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా మున్సిపల్ కౌన్సిలర్‌లు సూరా భాస్కరరెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్యలు పాల్గొని మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, మెప్మా ఆర్‌పిలు రాహెసాబేగమ్, మహబూబ్‌జానీ, హాజీరా, వెంకటరమణమ్మ, సుజాత, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమనాయకుడు ఎమ్మెల్సీ సాబ్జీ మృతి తీరనిలోటు -యుటిఎఫ్‌నేతలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు, ఉద్యమనేత షేక్ సాబ్జీ అకాలమృతి తమకు తీరనిలోటు అని ఆత్మకూరు యుటిఎఫ్ నాయకులు బాధాతప్తహృదయంతో పేర్కొన్నారు. గోదావరి జిల్లాలో శుక్రవారం పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు, యుటిఎఫ్ ముద్దుబిడ్డ, ఉద్యమనేత షేక్ సాబ్జీ రోడ్డుప్రమాదంలో అకాలమృత్యువాతబడిన విషయం విధితమే. శనివారం ఆత్మకూరులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సాబ్జీ సంతాపసభ నిర్వహించారు. నల్లబ్యాడ్జిలు ధరించి క్యాండిల్స్‌చేతబూని శ్రద్ధాంజలి ఘటించారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఆయనతోపాటు పలువురు యుటిఎఫ్ నేతలు ప్రసంగించి సాబ్జీ మృతిపట్ల అత్యంత బాధ, ఆవేదన వ్యక్తంచేసి ఆయన చేసిన సేవలను, ఉద్యమాలను వివరించి కొనియాడారు. ఆయన మృతికి ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన యుటిఎఫ్‌లో అత్యంత కీలకనేతగా వ్యవహరించి అనేక ఉద్యమాలను చురుగ్గా నిర్వమించారన్నారు. శాసనమండలి సభ్యులుగా ఎన్నికయ్యాక ప్రజలకు సేవలందించారని, విద్యావ్యవస్థలో రావాల్సిన మార్పుల గురించి , ప్రభుత్వ విధివిధానాల గురించి శాసనమండలిలో తన వాణిని విన్పించారన్నారు. ఆయన మృతితో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని, ఉద్యమం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆయనలేని లోటు తీర్చలేనిదని వారు పేర్కొన్నారు. 1989లో సాబ్జీ ఉద్యోగంలో చేరిననాటినుండి ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా ఆవిరళ కృషి చేశారని వారంతా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.గంగాధరం, హెచ్.హరికృష్ణ, ఖాదర్‌బాషా, పార్లపల్లి సుధాకరరావు, మురళీకృష్ణ, పి.ఎన్.మస్తాన్, పి.పెంచలయ్య, ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం, ఏఎస్‌పేట మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న నాలుగు కుటుంబాలకు 4.80 లక్షల రూపాయలు పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం లో ఇటీవల తుఫాన్,వరదల కారణంగా పూర్తి గా ఇల్లు కోల్పోయిన నాలుగు కుటుంబాలకు ఒక్కకొక్కరికి లక్షా 20 వేలు చొప్పున మొత్తం 4 లక్షల 80 వేల రూపాయల నగదును అధికారులు అంద జేశారు. బాలిరెడ్డీపాలెం గ్రామానికి చెందిన యం సుబ్బమ్మ,బిసుందరమ్మ ,మీజూరు విజయలక్ష్మి,దాసి ఆదెయ్యలకు దామోదర్ రెడ్డి చేతులు మీదుగా నగదు అందజేశారు.ఈ సందర్భంగా వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సంబవించిన తుఫాను కారణంగా కు స్వర్ణముఖి నది కి ఎన్నడూ రానటువంటి రీతి లో వచ్చిన వరద ఉధృతి కి బాలిరెడ్డీపాలెం వద్ద స్వర్ణముఖి కి గండి పడడం వల్ల అనేక నష్టాలు జరగాయాన్నారు.రైతులు తీవ్రంగా నష్ట పోవడమే కాకుండా ఇళ్లల్లోకి వరద రావడం,మరింత దృర దృష్టకరణం మేమిటంటే పేదలు కష్టపడి కట్టుకున్న నాలుగు గృహాలు ఎందుకు పనికి రాకుండా పోయాయన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నరసింహరవు, యం పి డి ఒ తోట గోపినాధ్,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## లాయల్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. సిఐటియు మేనకూరు క్లస్టర్ కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మేనకూరు పారిశ్రామిక వాడలోని లాయల్ పరిశ్రమలో నిన్న మృతి చెందిన కార్మికుడు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని సిఐటియు మేనకు కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు శనివారం నాడు పరామర్శించారు. మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కుటుంబానికి సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లాయల్ పరిశ్రమలో పెయింటర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు అనే కార్మికుడు దుర్మరణం చెందడం యాజమాన్య హత్య అని ఆరోపించారు. లాయల్ పరిశ్రమ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని, కార్మికుల భద్రతకు మరియు రక్షణకు ప్రతిష్ట చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేసారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లాకు సంబంధించిన జిల్లా కార్మిక శాఖ అధికారులు, సేఫ్టీ అధికారులు పరిశ్రమల్లో వరుస మరణాలు జరుగుతున్నా పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లాయల్ పరిశ్రమలో గతంలో అనేక అనుమానాస్పద మరణాలు జరిగి ఉన్నాయని, కానీ పరిశ్రమ యాజమాన్యం బాహ్య ప్రపంచానికి తెలియకుండా అణిచివేసే ధోరణలో కుట్రలు పన్నుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన హితవుపలికారు. ఇప్పటికే మేనకూరు పారిశ్రామిక వాడ లోని అనేక పరిశ్రమల్లో కార్మికులు తీవ్ర గాయాలు పాలవడం భద్రతా చర్యలు లోపం వలన అనేకమంది కార్మికులు మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు కార్మికుల కుటుంబానికి 30 లక్షలు ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రెండు ఎకరాలు సాగు భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో లాయల్ పరిశ్రమలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత చేపట్టాలని అదేవిధంగా లాయల్ జిఎంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం - ఇంకా అందని తుఫాను సాయం

### తహసిల్దార్ ను చుట్టుముట్టి లబోదిబోమంటున్న వరద బాధితులు

### మండలంలోఅస్తవ్యస్తంగా,అవినీతిమయంగా ఏకపక్షంగా వరద సాయం పంపిణి జరుగుతుందన్న టిడిపి నాయకులు

### రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది సరిగా పనిచేయకపోవడం వల్లే ఈదుస్థితి అంటున్న వైసిపి

### కొక్కుపాడు గ్రామంలో తక్షణమే వరద సాయం ఇవ్వాలని ఆర్డీవో ప్రకటించినా.. పట్టించుకోని అధికారులు

### సెకండ్ లిస్ట్ పెట్టాం ..వచ్చిన వెంటనే పరిహారం అందిస్తాం -రెవెన్యూ అధికారులు



**కోట, మేజర్ న్యూస్**బిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొక్కుపాడు ,తిమ్మనాయుడుపాలెం %శ్రీ%ప్రకాశం కాలనీ లతోపాటు మండలంలోని పలు గ్రామాల వరద బాధితులు శనివారం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ నష్టపరిహారాన్ని రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ పరిహారాన్ని సక్రమంగా పంచడం లేదని తెలిపారు. కొక్కుపాడు గ్రామంలో రొయ్యలగుంటల వద్ద వరదల్లో చిక్కుకున్న గిరిజనులను ఆర్డిఓ కిరణ్ కుమార్ స్వయంగా పడవలో వెళ్లి రక్షించడం జరిగింది. ఆ సమయంలోఆర్డీవో గారు గ్రామంలో తక్షణమే వరద సాయం అందాలని చెప్పినప్పటికీ అటు రెవెన్యూ అధికారులు కానీ ,ఇటు సచివాలయ సిబ్బంది కానీ ఇప్పటివరకు వరద సాయం అందించకపోవడం గమనార్హం. తుఫాన్ తీరంతాటి వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నష్టపరిహారంగా ప్రకటించిన 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు,2500 రూపాయలు పారితోషకం ఇప్పటివరకు ఎవ్వరికీ పరిహారం అందలేదని బాధితులు తెలిపారు. సెకండ్ లిస్ట్ పెట్టాము వచ్చిన వెంటనే పరిహారం అందజేస్తామని రెవిన్యూ అధికారులు అంటున్నారు.ఇది ఇలా ఉంటే.. వైసీపీ ప్రభుత్వంలో మండలంలోని అన్ని పంచాయితీలలో సచివాలయాలలో అస్తవ్యస్తంగా , అవినీతిమయంగా వరద సాయం పంపిణీ జరుగుతోందని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. రెవెన్యూ అధికారులు ,సచివాలయ సిబ్బంది సరిగా పనిచేయకపోవడం వల్లే ఈ దుస్థితి సంభవించిందని , ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వానికి ,ప్రజలకు వారధిగా ఉండాల్సిన అధికారులు సక్రమంగా పనిచేయకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు పనిచేస్తున్నారని మండలంలోని వైసీపీ నాయకులు వాపోయారు. కలెక్టర్ గారు స్పందించి ప్రజలకు అందాల్సిన వరదసాయాన్ని ,నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని వరద బాధితుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వరద బాధితులు కోరుకుంటున్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన నవజీవన్ ఆర్గనైజేషన్

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** నాయుడుపేట పట్టణంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన బాధితులకు శనివారం నాయుడుపేట నవజీవన్ ఆర్గనైజేషన్ వారు తుఫాన్ బాధితుల కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసి ఆపన్న హస్తం అందించారు. నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ , కె.సహదేవయ్య, ఎస్ ఐ జగన్నాధం సంస్థ మేనేజర్ కె. బాలాజి లు బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు.తుమ్మూరు లోని 86 మందికి, చంద్రబాబు నాయుడు కాలనీ లోని 40 మందికి, మొత్తం 126 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జగన్నాధం మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల జరిగినప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కె. సహదేవయ్య మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా పని చేయడానికి, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అందరికీ ఆదుకొనేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. తుఫాను బాధితులకు సాయం అందించిన నవజీవన్ ఆర్గనైజేషన్ సంస్థ వారిని ప్రజలుఅభినందించారు.




## స్వమిత్వ యోజన ద్వారా డిజిటల్ లైజేషన్ ప్రక్రియ.

## మండల ఇన్చార్జి సర్వేయర్ మనోజ్.



**ముత్తుకూరు డిసెంబర్ 16 (మేజర్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వ స్వామిత్వ యోజన సర్వే ప్రక్రియను సమగ్రంగా ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ డిజిటల్ లైజేషన్ చేస్తున్నామని మండల ఇన్చార్జి సర్వేయర్ మనోజ్ అన్నారు. శనివారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో మేజర్ న్యూస్ తో మాట్లాడారు. ఈ సర్వేను వేగవంతంగా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నారికేళ్ళపల్లి , పోలం రాజు గుంట, తాళ్లపూడి, మామిడిపూడి గ్రామాల్లో ఈ సర్వే పూర్తి కావచ్చిందని ఇంచార్జి సర్వేయర్ అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో డ్రోన్ ద్వారా సర్వే చేస్తామని అన్నారు. సర్వే పూర్తి చేసిన నివాస గృహాలకు ప్రాపర్టీ పార్సిల్ మ్యాప్ అందజేస్తామన్నారు. ప్రధానంగా గ్రామ మ్యాప్ ను కూడా పరిశీలించి సర్వేను చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మంత్రి కాకాణి సహకారంతో గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాయం.



**ముత్తుకూరు ,డిసెంబర్ 16 (మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో తమ పంచాయతీ పరిధిలోని గిరిజన కుటుంబాలకు తుఫాను ఆర్థిక సాయం అందజేశామనిపోలం రాజు గుంట గ్రామ సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి అన్నారు. శనివారం ఆమె గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర మంత్రి కాకాణి మంజూరు చేయించిన నిధులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 2500 రూపాయలు వంతున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దువ్వూరు మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి మానవతా దృక్పథంతో గిరిజన కుటుంబాలకు సాయం చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపినాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం కన్వీనర్ సన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, గ్రామ సచివాలయం అధికారులు, సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరుగు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## - ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు పిలుపు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా కట్టిన ఏటూరి కల్యాణ మండపం నందు కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వైద్యులు, కాపు నాయకులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు. కాపు నేతలతో కలసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో కాపుల ఐక్యత, సత్తా చాటుదామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మధ్యాహ్నం విందు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాపుల ఐక్యతలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాసులు, తోట వెంకట శేషయ్య, సమ్మను వెంకట సుబ్బయ్య, సాదు శ్రీధర్, పాలడుగు వెంకటేశ్వరరావు, పసుపులేటి బాబురావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కిషోర్, పసుపులేటి బాలు, బెల్లంకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన అంగనవాడి వర్కర్ల పట్టణములో భారీ ర్యాలీ. సిఐటియు.






**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో అంగనవాడి టీచర్లు హెల్పర్లు న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె జరుగుతూ ఉన్నది. ఈ సమ్మె ఈ రోజుకు ఐదవ రోజుకు చేరిన సందర్భంగా కావలి పట్టణంలో ఎంపీడీవో ఆఫీసు నుండి బయలుదేరిన అంగనవాడి వర్కర్ల భారీ ప్రదర్శననిర్వహించారు. ఉదయగిరి కూడలి కోర్టు సెంటర్ పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద నుండి తిరిగి మరల ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఆర్డీవో ఆఫీసు వద్దకు చేరుకొని అక్కడ నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, అంగనవాడి టీచర్లు ఎల్పర్ల సమస్యలను కోర్కెలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో సార్లు అర్జీ లుపెట్టినా పరిష్కరించలేదన్నారు . ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానంలో తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చే దానికంటే ఎక్కువ వేతనాలు ఇస్తానని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదన్నారు వారి న్యాయమైన కోరికలను పరిష్కరించకపోవడంతో విసిగి వేసారిన అంగనవాడి వర్కర్లు విధిలేని పరిస్థితిలో ఈ నెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగారని ఈ సమ్మె ఈరోజుకు ఐదవ రోజుకు చేరుకుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంగనవాడి ఉద్యమాన్ని నీరు కార్చేందుకు సెంటర్లకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టించి సచివాలయ ఉద్యోగులు వాలంటీర్ల చేత తాళాలు పగలగొట్టించడం చాలా దుర్మార్గమైన విషయమని, ఆ కేంద్రాలలో నిత్యవసర వస్తువులు రికార్డులు ఇతర సామాన్లను భద్రపరచుకొని టీచర్లు ,హెల్పర్లు సమ్మెలో ఉన్నారని వాటిలో ఏ ఒక్కటి వస్తువులు తగ్గిన ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు .ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందని పోరాటాలు ద్వారానే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి సమస్యలు సాధించుకుంటామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, అంగనవాడిల న్యాయమైన పోరాటం చేస్తున్నారని వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయించడం ప్రభుత్వానికి తగదని పనికి తగిన వేతనం ఇవ్వాలని వారి నిరవధిక సమ్మెను బలపరుస్తున్నామని న్యాయమైన పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని ఇప్పటికైనా ప్రభుత్వం వైఖరిని విడనాడి అంగనవాడి వర్కర్ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. .

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ నాయకులు బి కృష్ణయ్య డివైఎఫ్ఐ నాయకులు చెన్నయ్య, యూటీఫ్ సీనియర్ నాయకులు రామూర్తి, ఆ సంఘం నాయకులు కే రఘురావమ్మ, వజ్రమ్మ, సుభాషిణి, విజయలత, గాయత్రి, సౌజన్య, రాధిక, సుకన్య, తులసి తో పాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్ర



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలో 31,32 బూత్ నెంబర్లలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్ర పన్నుతున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిబత్తిన ఉమాసాయిరాంలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గ్రామస్తులతో కలిసి తహసీల్దారు సానా శ్రీనివాసులరెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన రాపల్లి శ్రీనివాసులకు తెలియకుండా అతను ఐడీ ఉపయోగించి అధికార పార్టీకి చెందిన వ్యక్తులు 31, 32 బూత్లలో తెలుగుదేశం పార్టీకి చెందిన సానుభూతిపరులు 40 మంది ఓట్లను తొలగించేందుకు ఫారం-7 దరఖాస్తు చేశారన్నారు. ఓటర్లకు బీఎల్ వోలు నోటీసులు ఇవ్వడంతో ఈ విషయం బట్టబయలైందన్నారు. ఈ విషయంపై రాపల్లి శ్రీనివాసులను ప్రశ్నించగా తనకు ఏలాంటి సంబంధంలేదని, తన ఐడీతో ఎవరో దరఖాస్తు చేశారని తెలిపారన్నారు. గ్రామాల్లో వివాదాలు సృష్టించేలా ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డిబత్తిన అంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట దర్గా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సమావేశాన్ని శనివారం దర్గా ప్రాంగణంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సిఐటియు లో అనుబంధం చేస్తూ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జి శివప్రసాద్ సిఐటియు ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి, ఏ నాగయ్య సిఐటియు ఆత్మకూరు మండల అధ్యక్షులు, కే హజరతయ్య సీఐటీయూ ఆత్మకూరు మండల కార్యదర్శి, షేక్ చాంద్ బాషా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏఎస్ పేట మండల సిఐటియు కార్యదర్శి, సయ్యద్ అస్లాం సిపిఎం ఏఎస్ పేట మండల కార్యదర్శి, జి లక్ష్మీపతి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా ఉద్యోగులు సిఐటియు లో కలవడం శుభపరిణామమని రానున్న రోజుల్లో ఆ సంఘానికి ఎటువంటి అవసరం వచ్చిన సిఐటియు తరఫున తాము ముందుండి పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో దర్గా నూతన ఉద్యోగుల సంఘ అధ్యక్షుడుగా సిహెచ్ చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ సాజిద్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ మస్తాన్, ట్రెజరర్ గా షేక్ రహమత్ భాష, మరో నలుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఈ నూతన కార్యవర్గానికి దర్గా ఈవో 2 షేక్ షరీఫ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఉద్యోగులు పాల్గొన్నారు

## ఉదయగిరిలో సమగ్ర శిక్షా ఉద్యోగుల ఆందోళన



**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండల విద్యాశాఖ కార్యాలయ పరిధిలో పనిచేసే సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎంఈవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తాము సుమారు 18ఏళ్ళుగా పనిచేస్తున్నామన్నారు. తమను రెగ్యులర్చేయాలని, మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని, నాలుగు నెలలజీతాలు వెంటనే వెల్లించాలని, డిమాం డ్ చే శారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐఎస్ కో-ఆర్డినేటర్ అలీం,డేటా ఆపరేటర్ కె.వశీం, సిఆర్ఎంటీలు ఇనాయతుల్లా, శ్రీనివాసులు, రమణా రెడ్డి, హాజీరా, ముహిద్దిన్, మౌలాద్రి, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## విజేతలకు అభినందనలు

**ఉదయగిరిమేజర్ న్యూస్.** పట్టణంలోని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల్లో ఈనెల12నుండి 15వ తేది వరకు విశ్వ విద్యాలయ స్థాయిలో శ్రీవెంకటేశ్వరవ్యవసాయకళాశాల తిరుపతిలో నిర్వహించిన అంతర కళాశాలల స్థాయి రెండవ దశ క్రీడలు, సాంస్కృతిక మరియు సాహిత్య విభాగాల్లో విజయం. సాధించిన విజేతలైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శనివారం వారిని అభినందిం చారు. ఏకపాత్రాభినయంలో వి.కీర్తిశ్రీ, ముకాభినయంలో ఆర్. మారుతీ ప్రసాద్, ఎన్. భరత్ కుమార్, కౌసత్యసాయినాథ్, జె.నరసింహా, జి.ఎల్.వి.సూర్యల బృందాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.గోపికృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధి పతులు డాక్టర్ , అనిల్ కుమార్,ఎం. కిషన్ టి.రాఘవేంద్ర, వై. బాలచంద్ర కళాశాల పరిపాలనాధికారి కుమారీ కె.కమల ప్రియ, పర్యవేక్షకులుఆర్. వాణీ, తది తరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలపై తెలుగుదేశం సంపూర్ణ మద్దతు



వింజమూరు మేజర్ న్యూస్ ప్రస్తుతం అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమానికి తెలుగుదేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరావు తెలిపారు వారు చేస్తున్న నిరసన కార్యక్రమంలో వారితో పాటు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అడిగే న్యాయమైన కోర్కెలను తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని తెలిపారు మీ డిమాండ్లు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని అందుకు తగిన పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హెూదాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నేడు అధికారం లోకి వచ్చిన తర్వాత వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న అంగన్వాడీలపై బెదిరింపులకు దిగడం అంగన్వాడీ కేంద్రాలపై దండయాత్రలు చేసి తాళాలు పగలగొట్టడం ఏమిటంటే ప్రశ్నించారు అంగన్వాడీల ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది అని తెలిపారు వెంటనే అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కడ చూసినా కూల్చడమే తప్ప మరొకటి లేదని కనీసం ఉద్యోగస్తులకు కూడా ఒకటో తేదీకి కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలందరికీ ఉందని తెలిపారు అంగన్వాడీ కార్యకర్తలకు 2018 నుంచి బకాయిలు ఉన్నాయని వాటిని అందజేయలేదని వాళ్ళకి ఇవ్వాల్సిన టి ఏ బకాయిలు కూడా ఇవ్వలేదని తెలిపారు అంగన్వాడీ కార్యకర్తలు అందరూ ఏకమై తిరుగుబాటు చేస్తే నీ పరిస్థితి ఏమిటోఒకసారి ఆలోచించాలని ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా రాక్షస పాలన ఎప్పుడు అంతం చేద్దామని ఆలోచనలో ఉన్నారన్నారు మూడు రాజధానులు మూడు రాజధానులు అంటూ మాట్లాడుతున్నాడు తప్ప ఉన్న రాజధానికే దిక్కు లేదని ఆయన అన్నారు కావున రాబోవు 2024 ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం అఖండ మెజారిటీతో విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ చల్ల వెంకటేశ్వర్లు చల్ల శ్రీనివాసులు గురిజాల వాసు కోడూరు నాగిరెడ్డి ఓంకారం యారం కృష్ణయ్య కొండపల్లి వెంకటేశ్వర నాయుడు మహబూబ్బాషా వెంకటాద్రి తులసి వెంకటరెడ్డి ప్రసాదు మహేంద్ర ఆరి కొండ శ్రీనివాసులు రామ్మోహన్ శారదా శ్రీదేవి మంజుల పావని సీతాదేవి నాగిరెడ్డి కార్యకర్తలు ఉన్నారు

# శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేత



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు మండలంలో కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వృత్తి విద్య శిక్షణ కేంద్రం నందు మహిళలు తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సు మరియు బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నది,ఈ వృత్తి విద్య శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న మహిళలకు ఉదయగిరి ,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రములు అందజేశారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేదలు స్వయం సమృద్ధిగా అభివృద్ధి చెంది తన కాళ్ళపై తను నిలబడే విధంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తున్నామని మరి అందరితో ఈ శిక్షణ కేంద్రం నందు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు పేద వర్గాల వారు ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని తమ జీవితాన్ని వికాసవంతంగా చేసుకోవాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సీఈవో కాకర్ల వెంకట్ సిబ్బంది శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు ఉన్నారు

# పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం




## - ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి

సీతారామపురం మేజర్ న్యూస్ రాష్ట్రంలో ప్రతి పేదవారికి సొంతింటి కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యంగా పెట్టుకున్నారని ఎంపీపి చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపి పద్మావతి మాట్లాడుతూ మండలం లోని 14 పంచాయతీల్లో ఇల్లు లేని వారు ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించాలన్నారు. అధికారులు సమన్వయము తో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇప్పించడంతోపాటు ఇల్లు కట్టించే వరకు పూర్తి భాద్యత వహించాలన్నారు.గ్రామాల్లో ఒక్క ఇల్లులేని పేదవారు ఉండకూడదని ప్రభుత్వ లక్ష్యమని జగనన్న బాటలో అందరూ అడుగులు వేయాలన్నారు.అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు 100 పని దినాలు త్వరిత గతిన కల్పించాలన్నారు. సిబ్బంది గ్రామానికి అవసరం అయిన పనులు కల్పించి కూలీలకు గిట్టుబాటు కూలి అందేలా చూడాలన్నారు.ఉపాధి పనులు జరిగే టప్పుడు కూలీలకు అవసరం అయిన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఉపాధి పనులు కల్పన లో ఫీల్డ్ అసిస్టెంట్ లు సర్పంచ్ లను సమన్వయము చేసుకొని పనులు కల్పించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించలాన్నారు. మండలం లో మరమ్మత్తులుకు గురైన మంచి నీటి పథకాలు, చేతి పంపులును తక్షణ పై బాగుచేయించాలన్నారు. అదేవిధంగా వాతావరణం పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారి శుధ్య చర్యలు చేపడుతుండాలన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రంగ సుబ్బారాయుడు, ఎంఈఓ మస్తాన్ వళీ, ఏ ఓ చెన్నారెడ్డి,ఈ ఓ పీ ఆర్ డి భార్గవి,ఇంచార్జి ఏ ఈ బాలినేని ప్రవీణ్ కుమార్, ఎంపీటీసి లు, సర్పంచ్ లు, వివిధ శాఖ ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యార్థులకు వైద్య పరీక్షలు

మర్రిపాడు మేజర్ న్యూస్: జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలోని విద్యార్థులకు శనివారం వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. సంఘం సహకారంతో విద్యార్థులకు చర్మ, దంత, కంటి వైద్య పరీక్షలతో పాటు పలు రకాల వ్యాధులు సంబంధించిన పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సీజనల్ వ్యాధులు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీంతోపాటుగా జనరిక్ మెడిసిన్ పారామెడికల్ కు సంబంధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులతో పాటు మర్రిపాడు వైద్యాధికారి గోపీనాథ్ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నెల్లూరు మేజర్ న్యూస్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ -5 తలపెట్టిన ఎనర్జీ అసిస్టెంట్స్/సెక్రటరీ లు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరు జిల్లాలో ఉన్న అన్నీ డివిజన్ సచివాలయ పరిధిలో ఉన్నటువంటి ఎనర్జీ అసిస్టెంట్స్/సెక్రటరీలు డైక్రాస్ రోడ్డు లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మంత్రి కి మన సమస్యలు క్షుణ్ణంగా వివరించడం జరిగింది మంత్రి మాట్లాడుతూ రేపు జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మన సమస్యలు అందరి మంత్రులు మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కారం చూపుతానని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 5 కన్వీనర్ సాయి విశ్వ నాథ్ మరియు జిల్లా లోని అన్నీ డివిజన్ పరిధిలోని సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్స్/సెక్రటరీ లు పాల్గొనడం జరిగింది.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె ఈనెల 20 నుండి



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరులో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు ఈనెల 20వ తేదీ నుండి సమ్మెకు ఉపక్రమిస్తున్నట్లు ఎంఈవోలు సిహెచ్ మధుసూదన్ రెడ్డి ఎం జ్యోతి లకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు 20వ తేదీ నుండి సమ్మెను ప్రారంభిస్తామని తెలిపారు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగస్తులు రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెకు దిగుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ మౌనిక హజరత్ రెడ్డి జలీల్ పి టి ఐ లు అంజయ్య మాచర్ల ఐఈఆర్టీలు మధు ఎస్ కే భాష మెసెంజర్ శ్రీహరి తదితరులు ఉన్నారు

## వసతి గృహాన్ని పరిశీలించిన ఎపిడిమిక్ మరియు వైద్యాధికారి



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ జూనియర్ కళాశాల వసతి గృహాన్ని జిల్లా ఎపిడమిక్ అధికారి మరియు వైద్యాధికారి ప్రమోద్ పరిశీలించారు శుక్రవారం విద్యార్థులకు అస్వస్థత పై వచ్చిన కథనాలకు స్పందించిన ఆయన శనివారం వసతి గృహానికి చేరుకొని అందులోని త్రాగునీటిని వంట సామగ్రిని తదితర పరిసరాలను పరిశీలించారు భోజనం తయారీపై త్రాగునీటిపై అవసరమైన పలు సూచనలు సలహాలను అందించారు ముందు ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చాకలికొండ వైద్యాధికారి మురళీధర్ ఏఎన్ఎం గ్లోరీ సుగుణ ఎమ్మెల్ హెచ్పి జయలక్ష్మి ఆశ వాలంటీర్ మంజుల తదితరులు ఉన్నారు

# రుస్తుం, భారత్ మైకా మైన్లో భీష్మించి కూర్చున్న సోమిరెడ్డి





**నెల్లూరు,మేజర్న్యూస్:** రుస్తుం, భారత్ మైకా మైన్ లో వైసీపీ గుండాల దోపిడీని నిరసిస్తూ రుస్తుం యజమాని విద్యాకిరణ్ తో కలిసి భీష్మించి కూర్చొని నిరసన తెల్పుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి ఎటువంటి పత్రాలు లేకుండా, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అధికార పార్టీ బందిపోటు దొంగలు 21 రోజులు గా రోజుకు 2 వేల టన్నుల క్వార్ట్జ్ ను వెలికితీత.. రోజు కు 4 కోట్ల




భారీ దోపిడీ. కోర్టు జోక్యం చేసుకొని అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకొమని ఈనెల 7 వ తేదినా ఆర్డర్స్ ఇచ్చినా, ఇంత వరకు అధికారులు అక్రమ మైనింగ్ ఆపకపోవడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రి కి,మంత్రులకు ఇందులో వాటాలు వున్నాయి కాబట్టే మైన్స్, పోలీసులు అధికారులు ముందుకు రావడం లేదు..రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఏ1 ముద్దాయి, పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఏ2 మంత్రి కాకాని వైసీపీ నాయకుడు పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకొని రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఇప్పటివరకు దోపిడీ చేసిన నగదును వారి వద్ద నుంచి వసూలు చేయాలి రాష్ట్రంలో ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ లో పబ్జి ఆడుతున్నాడని కేజీఎఫ్ మైనింగ్ ను తలపించేలా ఇక్కడ దోపిడీ జరుగుతుందన్నారు

## యువగళం" పాదయాత్ర ముగింపు సభ జయప్రదం చేయండి



**నెల్లూరు, మేజర్ న్యూస్** యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన "యువగళం" పాదయాత్ర విజయోత్సవ ముగింపు సభ విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. విశాఖ పట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయా కమిటీల నాయకులతో ఆయన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనవ్యాంధ్ర పునర్నిర్మాణం, మోడుబారిన ప్రజల భవిష్యత్తు కు భరోసా ఇచ్చేందుకు, వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన ఎండ గట్టేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రాష్ట్ర నలువైపుల నుండి పెద్ద ఎత్తున టిడిపి నేతలు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో పాటు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ ,కళా వెంకట్రావు, చిన్నరాజప్ప, పత్తిపాటి పుల్లారావు,సత్యనారాయణ మూర్తి,దేవినేని ఉమా, కొంద్రు మురళి,ఎమ్మెల్సీ లు వేపాడ చిరంజీవి, దువ్వరాపు రామారావు, భరత్ ,పల్లా శ్రీనివాస్, బుద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారు



**జనసేన - టీడీపీ కూటమికి 150 సీట్లు ఖాయం**

**"గెలుపే పరమావధిగా జన సైనికులు కష్టపడి పని చేయాలి**

**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగబాబు**

**- సర్వేపల్లి, గూడూరు, వెంకటగిరి నియోజక వర్గ నేతలతో సమావేశం**

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** వైసీపీ దుర్మార్గ పాలనను అంతమొందించి, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లాలంటే జనసేన- తెలుగుదేశం పార్టీల కూటమి గెలవడం చాలా అవసరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా నెల్లూరు నగరంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ లో సర్వేపల్లి, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల ముఖ్యనేతలు, జనసైనికులు, వీరమహిళలతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆ పార్టీకి పాతిక సీట్లకు మించి రావని చెప్పారు. 150 సీట్లతో జనసేన- తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధిస్తుందని... నీతి, నిజాయతీలతో కూడిన పాలన ఎలా ఉంటుందో జనం మరో మూడు నెలల్లో చూస్తారని స్పష్టం. ప్రజల సొమ్ము దోచుకున్న ఏ స్థాయి నాయకుడిని వదిలి పెట్టబోమని, మింగిన ప్రతి రూపాయి వసూలు చేస్తామని అన్నారు. 'అహంకారంతో విర్రవీగుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతోకొంత అభివృద్ధి చేసిన కేసీఆర్ గారినే ప్రజలు తిరస్కరించారు. అసలు ఏ అభివృద్ధి చేయని వైసీపీని తుక్కు తుక్కుగా ఓడిస్తారు. వైనాట్ 175 అంటున్న వైసీపీ పార్టీకి 25 సీట్లు వస్తే గొప్పన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం సంక్షేమం పేరిట వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు చాలా పెద్ద నష్టం చేసిందన్నారు. దానిని పూడ్చాలంటే కనీసం దశాబ్ద కాలం అవసరమవుతుందన్నారు. జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెడుతుందని పరిశ్రమలు స్థాపించడానికి వచ్చిన వ్యాపారస్థులను వైసీపీ నాయకులు వాటాలు అడగటంతో వాళ్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు తరలివెళ్లిపోయారన్నారు. దీంతో రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదన్నారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ ఆస్ట్రేలియ కన్వీనర్ కొలికొండ శశిధర్, పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, తీగల చంద్రశేఖర్, గూడూరు వెంకటేశ్వరులు, సుందరరామి రెడ్డి, గుడి హరి కుమార్ రెడ్డి, వేటూరి రవి కుమార్, కారంపూడి కృష్ణారెడ్డి, కొట్టి వెంకటేశ్వరులు, పి. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఆరా-సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 49, 50వ డివిజన్లలోని ఈద్గామిట్ట, మెట్లరేవు, బొమ్మాకేశవుల సందు, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్కుమార్ అధికారులతో కలిసి పర్యటించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. 49, 50 డివిజన్లలో పర్యటించి ఎక్కడెక్కడ ఇంకా పండింగ్ పనులు, చేయాల్సిన పనులు వున్నాయో వాటిని పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లో రోజూ పర్యటిస్తూ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ పనులు ప్రారంభిస్తున్నామని, నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. బి.ఈడి కళాశాల నుంచి లోపలికి వచ్చే మసీదులోకి రోడ్డు దశాబ్దాల తరబడి అంబులెన్స్, కనీసం చిన్న ఆటో కూడ వచ్చే పరిస్థితి వుండేది కాదని, కాని ప్రస్తుతం స్థానికుల సహకారంతో రోడ్డును వెడల్పు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వందవాశి రాజేశ్వరి, గుంజి జయలక్ష్మి, ఏ.పి.ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నెల్లూరు జిల్లా అడ్మిన్ ఏఎస్పీగా సౌజన్య.

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లా అడ్మిన్ ఏఎస్పీగా సౌజన్య నియమితులయ్యారు. ప్రస్తుత అడ్మిన్ ఏఎస్పీగా పనిచేస్తున్న హిమవతి నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొంది, విశాఖపట్నం ఆర్వీఈవో గా నియమితులయ్యారు. ఆమె స్థానంలో రాజమహేంద్రవరంలో ఏసీబీ ఏఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సౌజన్యను నియమిస్తూ డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.